మినీ కథ

# భూతకల్పన

కొలిపట్నం వసంతలక్ష్మి



కారులో కూర్చుని ఇంజన్ స్టార్టు చేసి గేరు వేసి, బయలుదేరదీసి తిరిగి లీల ఫ్లాట్ చేరాకే ఆపాను. లీల గేటు ముందే నిలబడి నా కోసం ఎదురుచూస్తోంది. తను కట్టుకున్న నీలం చీరలో లీల ఎంతో అందంగా ఆకాశంలోంచి చిన్ని ముక్క ఊడి పడలేదుకదా అనిపిస్తోంది. ప్రక్కనే ఎత్తిమీద ప్లాస్టిక్ పిక్నిక్ బాస్కెట్ పెట్టుకుని, పనిపిల్ల నిలబడి వుంది. లీల ఈసారి కూడా తన పాక శాస్త్ర కళతో నాకు విందులు చేయబోతోందన్న మాట.

లీలకు, మా పెద్దల నుంచి సంక్రమించిన భవనం చూపిస్తానన్నాను ప్రస్తుతం అది నిర్మానుష్యం. నా తల్లిదండ్రులు నా చిన్నతనంలోనే గతించారు. చెప్పుకోదగ్గ బంధువులు ఎవరూలేరు. గతించిన నా వారి జీవితాలకు ప్రతీకగా ఈ భవనం మాత్రమే మిగిలింది. లీలకూ, నా కూ త్వరలో వివాహం కానున్నది. అందుకే లీల కోరిక మేరకు ఈ భవనం చూపాలని తీసుకువెడుతున్నాను. లీల ఆ ఇంటినెప్పుడూ వేళాకోళంగా "హవేలీ" అంటుంది. అలాగే ఉంటుందది.

నా సిటీ ఫ్లాట్ నుంచి మా "హవేలీ"కి ఒక గంటే ప్రయాణం. ఆ రోజంతా అక్కడే గడపాలని మా కార్యక్రమం. అందుకే ఈ తెల్లవారగట్ల ప్రయాణం.

కారు బయలుదేరగానే లీల నాకు దగ్గరగా జరిగి నా భుజం మీద తల ఆన్చుకుని రాగాలు తీయసాగింది. పిక్నిక్ బాస్కెట్లూ బ్లాంకెట్లూ వెనక సీట్లో ఉన్నాయి. సిటీ సరిహద్దులు దాటేసరికి ఆకాశం మేఘావృతమై సన్నగా చినుకులు పడనారంభించాయి. కుండపోతగా మారడానికాట్టేసేపు పట్టలేదు. పొలాల దరిదాపు కొచ్చేసరికి ఎడతెరిపి లేని వాన. పగలా రాత్రా అనే సంభ్రమం కలిగించేంత దట్టంగా మబ్బులు. ఉరుములు, మెరుపులూ, ఈ ముసురు చూసి లీల చాలా భయపడిపోయింది. నాకు మరింత దగ్గరగా అతుక్కుని కూర్చుంది. తనను వెనక్కి తీసుకుపొమ్మని ప్రాధేయపడసాగింది.

"సుందర్! ఈ వాతావరణంలో మనం ఒంటరిగా మీ హవేలీ కెళ్ళడం, నాకెందుకో మంచిది కాదనిపిస్తుంది."

"పసి పిల్లలా భయపడతావేం లీలూ! నేను లేనూ! నీకేమయినా జరుగనిస్తానా నేనుంటూండగా! వెంకన్న నా ఉత్తరం చూసుకుని ఈపాటికి మాంచి వేడి వేడి భోజనం తయారుచేసిఎదురుచూస్తూంటాడు. అక్కడికి చేరిపోతే ఏ బాధా ఉండదు. సరేనా!" లీల భుజం చుట్టూ నా చేయి పోనిస్తూ ఆమెను సమాధానపరిచాను. నమ్మకం కుదరనట్లు నా కళ్ళలోకి చూసింది. నేను "నిజం" అన్నట్టు చిన్నగా నవ్వాను.

అదే క్షణంలో ఆకాశమంతా నిప్పులు కురిసినట్టు కళ్ళు మిరుమిట్లు గొల్పేకాంతి. కారు ఆగింది. లీల భయవిహ్వాలయై నా కౌగిట్లో ఒరిగిపోయింది. ఏం జరిగిందో తెలిసే లోపుగా కారు ముందరి అద్దంపై నుంచి బానెట్ మీదికి "ధబ్" మనే శబ్దంతో ఏదో పడి కారు ఊగిపోయింది. విండ్ షీల్డ్ పగిలి ముక్కలయింది. వెనువెంటనే బ్రహ్మాండం బద్దలయినట్టు పెద్ద ఉరుము. తరువాత అంతా మృత్యు భయంకర నిశ్శబ్దం. వాన పడే చప్పుడు మాత్రం లయ బద్ధంగా వినిపిస్తోంది.

అతికష్టం మీద నేనూ, లీలా కారులోంచి ఇవతలపడాము. కారులోంచి వస్తువు లేమయినా తీద్దామని విఫలయత్నం చేశాము. కారు తలుపులూ, అద్దాలూ అన్నీ వానగా వుందని లోపలినుంచి వేయబడి వున్నాయి. అందువల్ల ఆ పని విరమించవలసివచ్చింది. అడ్డదారమ్మట కాలి నడకని "హవేలీ"కి బయలుదేరాము. ముందరి పోర్టిలో ఎవ్వరూ లేరు. తలుపులు కొట్టి కొట్టి విసుగు వచ్చింది. "ఈ వెంకన్న కేమయింది?" విసుగు పైకి కన్పడనీయకుంటా. అవుట్ హవుస్ కేసి బయలుదేరాము. వెంకన్న అక్కడా లేడు.

తిరిగి పోర్టిలో కొచ్చేసరికి లీల భయంతో ముడుచుకుని మెట్ల మీద కూర్చుని వుంది. ఇక అక్కడ గడపాలనే కోరిక ఇద్దరి లోనూ నశించింది. కాళ్ళీడ్చుకుంటూ వచ్చిన దారినే మళ్ళీ మెయిన్ రోడ్డు వేపు దారి తీశాము. ఈ తిరుగు ప్రయాణం ఎంతకీ అవనట్టు అనుభూతి. అవతికాలం



యండమూరి వీరేంద్రనాథ్ రచించిన "చీమకుట్టిన నాటకా"న్ని అజీజా ప్రొడక్షన్స్ (ఖర్గపూర్) వారు ప్రవాసాంధ్ర నవ్యకళాపరిషత్ (ఖర్గపూర్) ద్వాదశ నాటక పోటీలలోను. ప్రవాసాంధ్ర ఆర్ట్స్ అసోసియేషన్ పంచమ నాటికల పోటీలలోను ప్రదర్శించి రెంటిలోనూ–ద్వితీయ ఉత్తమ రచన. ఉత్తమ రంగాలంకరణ. ఉత్తమ సహాయనటుడు ఉత్తమ చిన్న పాత్ర కాక రెండు ప్రశంసా పత్రాలు పొందిన బృందం

లోనె నా కారును గుర్తించగలిగాము. రోడ్డుకు ఒక ప్రక్కగా నేను నిలబెట్టిన చోటే ఉంది. బానెట్ మీద ఒక పెద్ద మహా వృక్షం విరిగి ఒరిగింది. కారు దరికి చేరుతూనే నేనూ. లీలా అప్రయత్నంగా లోనికి తొంగి చూశాము ఆ దృశ్యానికి నోటమాటరాక కొయ్యబారిపోయాము. మేము చూసిన దృశ్యం ఏమని వర్ణించను? షాక్! ఏమిటది?

"సుందర్! మనం....వనకి....ఏమిటి?" లీలమాట పూర్తి చెయలేకపోయింది.

"అవును.... లీలూ! మనం....చనిపో.... మనం....దెయ్యాలయిపోయాము" లీలూకి చెప్పాలనుకున్నాను. నా నోట్లోకి ఒక్క మాట కూడా రాలేదు లీలూ కెంతో, నాకూ అంతే ఆఘాతమిది. ★

## సముద్రం చచ్చిపోదు

సముద్రం చాలా విశాలంగా వుండును
దానికి కడుపులో అగ్ని దాగి వుండును.
దానికి దాహమేస్తే పాపం! తాగటానికి వుప్పునీళ్ళు
తన లోపలమాత్రం యెన్నటికీ తరగని నిధి!

ఈ సముద్రం మీద యెవరైనా వ్యాపారం చేసుకోవచ్చును
అణ్వాయుధంగాళ్ళు "అంతా సొంతం" అనుకోవచ్చును
ఎవరేం చేసినా యేమీ అనదు· తానేమనుకుంటూందో యెవరికీ తెలీదు.
ఏ గాలో తోసినప్పుడల్లా. వెర్రెత్తిపోతుంది
తుఫాన్లు రేపుకుంటూ కుర్రాడిలా దుడుకుతనం చూపుతుంది
ఉత్తప్పుడంతా అది వుత్త వెర్రిబాగుల్ది!
చెలియలికట్టకు లోబడి చెప్పినట్లూ వుంటుంది

ఈ సముద్రం యిట్లా చాలా.... చాలా.... యేళ్ళుగా వుంది,
అయినా.... యే వొక్కక్షణం చావలేదు సముద్రం
అంతరంగంలో పోరాటం అహరహం సాగుతోంది
ఉచ్ఛ్వాస నిశ్వాసాల కెరటాలు వువ్వెత్తుగా విడుస్తోనే వుంది.

—పి. రామకృష్ణారెడ్డి

## ఆనందమార్గం

### యమ స్పీడు రచయిత

ఫ్రెంచి అపరాధ పరిశోధక కథా రచయిత జార్జి సైమన్ అత్యంత వేగంగా రాసే రచయితగా ప్రసిద్ధిచెందాడు.

ఆయన తన 158 వ నవల రాస్తూండగా ఆల్ఫ్రెడ్ హిచ్ కాక్ అమెరికా నుంచి ఫోన్ చేశాడు. అతని భార్య ఫోనందుకుని ఆయనను పలకరించడానికి వీలు లేదని జవాబిచ్చిందట.

దానికి హిచ్ కాక్ –

"నవల పూర్తిచేసేదాకా ఆగుతాన"ని ఫోను పెట్టకుండా చమత్కరించాడట!

* * *

### సౌఖ్యం

ఇద్దరు ఫకీర్లు పక్కపక్కగా మేకులతో పరిచిన శయ్యమీద పడుకున్నారు. ఒకరు రెండవ వారితో–

"నేను రేపు పొద్దున్నే దంత వైద్యుని చూడటానికి వెళ్ళాలి" అన్నాడు.

"అహా" అని రెండవ ఫకీరు దెప్పుతున్న ధోరణిలో "ఎప్పుడూ నువ్వు సుఖాల గురించే తప్ప, మరోటి ఆలోచించవు" విసుక్కున్నాడు.

* * *

### కంప్యూటర్ హాస్యం

ఒక డ్యూక్ మధ్యాహ్నపు విందులో లండన్ లో ముచ్చటిస్తూ.

"ఇళ్ళలో జరిగే ప్రమాదాల గురించిన సర్వేలో తొంభై శాతం పై మెట్టుమీద నుంచిగాని, కింద మెట్టుమీద నుంచిగాని జారిపడడం వలన వస్తున్నాయని తేలింది. ఈ విషయాలను కంప్యూటర్ కు నివేదించి ప్రమాదాల నివారణకు సలహా అడగగా ఈ విధంగా జవాబు వచ్చింది.

పై మెటనూ, క్రింది మెట్లనూ తొలగించాలి అని.

* * *

### పాలసీ

ఇన్సూరెన్స్ ఏజెంట్ : మా కంపెనీ మీకు డబ్బివ్వదు. కారు పోతే మళ్ళీ కారిస్తుంది.

కారు ఆసామీ : అది సరే - కారు విషయంలో. ఇలా చేస్తే మా ఆవిడ మీద నేను తీసుకున్న పాలసీ రద్దు చేసుకోవాల్సి వస్తుంది.